**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.18.12.2018.**

**<u>డబ్బులు అడిగినందుకు గొడవ పడిన కేసులో ముగ్గురు నిందితులకు జరిమానా</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.184/2018 సెక్షన్ 448, 323, 506, 290 రెడ్ విత్ 34 ఐ.పి.సి** కేసులో నిందితులైన విజయవాడ, పటమటకు చెందిన 1) వీరంకి నాగేశ్వర రావు(34), 2) వీరంకి దివ్య(27), 3) వీరంకి వెంకటేశ్వర రావు(54)లపై ది.18.12.2018న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితులకు ఒక్కొక్కరికి రూ.3,200 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, యనమలకుదురు గ్రామానికి చెందిన నిడుమోలు భవాని(33) అను అమె దగ్గర వీరంకి నాగేశ్వర రావు, వీరంకి దివ్య, వీరంకి వెంకటేశ్వర రావులు ముగ్గురు పనిచేయుచుండగా వారి అవసరార్థమై ఆమె దగ్గర కొంత నగదును తీసుకొనగా, వాటి గురించి అడుగగా పై ముగ్గురు నిందితులు అమెపై గొడవపడి దుర్భాషలు అడి చేతులతో కొట్టి అడ్డు వచ్చిన తన భర్తను కూడా కొట్టి చంపుతానని బెదిరించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన గొడవపై నిడుమోలు భవాని(33) ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెనమలూరు పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ సి.హెచ్ వెంకటేశ్వర రావు గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితులైన 1) వీరంకి నాగేశ్వర రావు(34), 2) వీరంకి దివ్య(27), 3) వీరంకి వెంకటేశ్వర రావు(54)లను, ది.13.04.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి 1) వీరంకి నాగేశ్వర రావు(34), 2) వీరంకి దివ్య(27), 3) వీరంకి వెంకటేశ్వర రావు(54)లపై న్యాయ స్థానంలో నేరం ఒప్పుకున్నందున 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి బి.పద్మ గారు ది.18.12.18న నిందితులకు ఒక్కొక్కరికి రూ.3,200 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---